
# ముల్కీ నియమాల అమలు.. ఉద్యోగులకు ప్రమోషన్లు

**అక్టోబర్ 23 తరువాయి**

**94. కిందివాటిలో అష్టసూత్ర పథకంలో లేని అంశాన్ని గుర్తించండి.**
ఎ. రాష్ట్ర గవర్నర్ అధ్యక్షతన ఒక ప్లానింగ్ కమిటీ ఏర్పాటు
బి. మిగులు నిధులు లెక్కించడానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో కమిటీ
సి. తెలంగాణ ప్రాంతీయ మండలికి సంపూర్ణ అధికారాలు కల్పించడం
డి. తెలంగాణ మిగులు నిధులు వెంటనే తెలంగాణపై ఖర్చు చేయడం
ఎ) ఎ, బి, సి సరైనవి
బి) బి, డి సరైనవి
సి) ఎ, సి, డి సరైనవి
డి) బి, సి, డి
**జవాబు : ఎ**

**వివరణ – అష్ట సూత్రాల పథకం**
1. ఆంధ్ర ప్రాంతానికి తరలించిన తెలంగాణ మిగులు నిధుల లెక్కలు తీయడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించి, ఒక నెల రోజుల్లో నివేదికను సమర్పించాలని ఈ సంఘాన్ని కోరడం
2. మిగులు నిధుల తరలింపు వల్ల తెలంగాణకు జరిగిన నష్టాన్ని పూరించడానికి కావాల్సిన నిధులను సమకూర్చడం
3. తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలను తయారుచేయడానికి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఒక ప్రాంతీయ అభివృద్ధి సంఘాన్ని ఏర్పాటు చేయడం, ఈ సంఘంలో ప్రణాళికా సంఘం ప్రతినిధి, తెలంగాణ ప్రాంతానికి చెందిన మంత్రివర్గ సభ్యులు, తెలంగాణ ప్రాంతీయ సంఘం అధ్యక్షులు సభ్యులుగా ఉండటం
4. నిర్ణయించిన ప్రణాళికలను అమలు చేయడానికి ప్రణాళికా సంఘం సలహాదారుని అధ్యక్షతన అధికారులు ఒక కమిటీని ఏర్పాటు చేయడం, ఆ కమిటీలో కేంద్ర హోం, ఆర్థిక మంత్రిత్వ శాఖల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు సభ్యులుగా ఉండటం
5. తెలంగాణ ప్రాంతీయ సంఘానికి, తరువాత ఆ ప్రాంతపు అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన యంత్రాంగానికి, ఇంకా ఎక్కువ అధికారాలను ఇవ్వడం
6. తెలంగాణ ప్రాంతంలోని ఉద్యోగాలను స్థానికులకే ఇవ్వడానికి కావాల్సిన రాజ్యాంగ పరమైన కట్టుదిట్టం చేయడం
7. తెలంగాణ ఉద్యోగస్థుల సర్వీస్‌కు సంబంధించి సమస్యలను పరిశీలించి తగు పరిష్కార మార్గాలను సూచించే బాధ్యతను యూనియన్ పబ్లిక్ సర్వీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక కమిటీకి అప్పగించడం
8. తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నిరంతరం శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది.

**95. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. శాసనసభలో చెన్నారెడ్డి నిలదీసిన ఆరుట్ల కమలాదేవి కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యురాలు
2. చెన్నారెడ్డిగారు ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉండి తెలంగాణలో ఉన్న మిగులును ఆంధ్రప్రాంతంలో ఖర్చు చేయడం ఏమీ సమంజసంగా కనబడటం లేదని ఆరుట్ల కమలాదేవి తీవ్రంగా వ్యతిరేకించారు.
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి



డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : బి**

**వివరణ**
- శాసనసభలో చెన్నారెడ్డిని నిలదీసిన ఆరుట్ల కమలాదేవి కమ్యూనిస్ట్ పార్టీ శాసనసభ్యులు . ఆరుట్ల కమలాదేవి సభలో బడ్జెట్‌పై 1966, మార్చి 3న ప్రసంగిస్తూ, ఆర్థికమంత్రి చెన్నారెడ్డి ప్రపోజ్ చేసిన బడ్జెట్ చూస్తే ఆంధ్రప్రాంత ఆదాయం రూ. 109 కోట్లు
- చెన్నారెడ్డి ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉండి తెలంగాణలో ఉన్న మిగులును ఆంధ్రప్రాంతంలో ఖర్చు చేయడం ఏం సమంజసంగా కనబడటం లేదని తీవ్రంగా వ్యతిరేకించారు

**96. ఇందిరాగాంధీ ప్రకటించిన 'పంచసూత్ర పాయింట్ ఫార్ములా' ప్రకారం కిందివాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. ముల్కీ నియమాలు తహసీల్దార్ స్థాయి ఉద్యోగుల వరకు వర్తిస్తాయి
బి. జంటనగరాల పోలీస్ నియామకాల్లో కేవలం తెలంగాణ వారికే అవకాశం
సి. పదోన్నతుల్లో స్థానిక నియమాలు అమలు చేయాలి
డి. ఉన్నత విద్యాసంస్థల్లో పెంచే అదనపు సీట్లలో అందరికీ అవకాశం
ఎ) ఎ, బి, సి బి) ఎ, సి, డి
సి) బి, సి, డి డి) పైవన్నీ సరైనవే
**జవాబు : బి**

**వివరణ**
- పీఎం ఇందిరాగాంధీ ప్రకటించిన అష్టసూత్రాలతో తెలంగాణ ప్రజలు సంతృప్తి చెందకపోవడంతో పంచసూత్ర పథకాన్ని 1971లో ప్రకటించింది.

**పంచసూత్ర పథకం**
1. ముల్కీ నియమాలు తెలంగాణ ప్రాంతంలో నాన్ గెజిటెడ్ ఉద్యోగాలకు, తహసీల్దార్, అసిస్టెంట్ సర్జన్, జూనియర్ ఇంజినీర్ పదవులకు వర్తిస్తాయి. సచివాలయం, శాఖా ధిపతుల కార్యాలయాలు, మిగతా ఉమ్మడి కార్యాలయాల్లో ప్రతిమూడు ఉద్యో గాల్లో ఒక ఉద్యోగానికి కూడా వర్తిస్తాయి
2. ఈ రక్షణలు రాజధాని హైదరాబాద్ నగరంలో 1977 సంవత్సరం చివరి వరకు, మిగతా తెలంగాణ జిల్లాల్లో 1980 సంవత్సరం చివరి వరకు అమలు జరుగుతాయి
3. ఉభయ ప్రాంతాల్లో ఉద్యోగులకు తగు ప్రమోషన్ అవకాశాలు కల్పించేందుకు వివిధ ఉద్యోగాలను మొదటి లేదా రెండో గెజిటెడ్ స్థాయి వరకు ప్రాంతీయాకరణ చేయడం జరుగుతుంది. ఈ సూత్రాలు ఏపీ ఆలిండియా సర్వీసెస్‌కు గానీ, ఆ సర్వీసెస్‌కు ప్రమోషన్ దొరికిన తక్షణ కింది పదవులకు కానీ వర్తించవు
4. సాంకేతిక, వృత్తిపరమైన విద్యాలయాలతో సహా నగరంలోని అన్ని విద్యాలయాల్లో ప్రస్తుతం తెలంగాణ ప్రాంత విద్యార్థులకు లభించే స్థానాల కంటే అదనంగా కొన్ని స్థానాలు సృష్టించడం జరుగుతుంది. కొత్తగా సృష్టించిన స్థానాలు బేషరతుగా ఏ ప్రాంతం వారైనా పొందవచ్చు.
5. జంటనగరాల్లో ఆంధ్ర, తెలంగాణ రెండు ప్రాంతాలకు చెందిన ఉమ్మడి పోలీసు బలగాలు ఉంటాయి. దీనికి సంబంధించి వివరాలు రూపొందించిన తరువాత అందుకు అవసరమైన శాసనం రూపొందుతుంది.

- 1971, సెప్టెంబర్‌లో కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాడు. తెలంగాణకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో 1971, సెప్టెంబర్ 30న పీవీ నరసింహారావును ఏపీ ముఖ్యమంత్రిగా నియమించింది. పీవీ నరసింహారావు ఏపీ ముఖ్యమంత్రి అయిన తొలి తెలంగాణ వ్యక్తి. విద్య, ఉపాధి రంగాల్లో తెలంగాణ వారికి జరుగుతున్న అన్యాయాలను పెద్ద మనుషుల ఒప్పందం ప్రాతిపదికగా పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

**97. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969, ఏప్రిల్ 22న తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమకారులు 'తెలంగాణ వంచన రోజు' నిర్వహించారు
2. మే 1న జరిగిన కాల్పుల్లో మరణించిన వారి జ్ఞాపకార్థం మే 17న 'అమర వీరుల రోజు' నిర్వహించాలని పిలుపునిచ్చింది
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**గ్రూప్స్ ప్రత్యేకం**
**ఉద్యమ చరిత్ర**

**వివరణ**
- 1969, ఏప్రిల్ 22న తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమకారులు తెలంగాణ వంచన రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రుల, ముఖ్యమంత్రి దిష్టిబొమ్మల దహనం, నల్లజెండాల ప్రదర్శన చేశారు
- మే 1న జరిగిన కాల్పుల్లో మరణించిన వారి జ్ఞాపకార్థం మే 17న అమర వీరుల రోజు నిర్వహించాలని పిలుపునిచ్చింది.

**98. కే ఆర్ ఆమోస్ శాంతి భద్రతలకు భంగం కలిగించే రీతిలో ఉద్యోగులను రెచ్చగొడుతున్నాడని రాజ్యాంగంలోని కింది ఏ ఆర్టికల్ ప్రకారం గవర్నర్ అతన్ని ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేశారు?**
ఎ) ఆర్టికల్ –311 క్లాజ్ 2
బి) ఆర్టికల్ –312 క్లాజ్ 2
సి) ఆర్టికల్ –311 క్లాజ్ 3
డి) ఆర్టికల్ –312 క్లాజ్ 3
**జవాబు : ఎ**

**వివరణ**
- 1969, మే 24న తెలంగాణ ఎవోల నాయకుడు కేఆర్ ఆమోస్ ఉద్యోగుల సభలో మాట్లాడుతూ 1969, జూన్ 1లోగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే రక్తపాతం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించాడు
- దీనికి ప్రభుత్వం వేగంగా స్పందించి 1969, మే 25న తెలంగాణ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల గుర్తింపులను రద్దు చేసింది
- కేఆర్ ఆమోస్ శాంతి భద్రతలకు భంగం కలిగించే రీతిలో ఉద్యోగులను రెచ్చగొడు తున్నాడని రాజ్యాంగంలోని ఆర్టికల్ 311 క్లాజ్ 2 కింద గవర్నర్ అతన్ని ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేశాడు. ఈ చర్యలతో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలకు ప్రభుత్వాన్ని మధ్య ప్రత్యక్ష యుద్ధం ప్రారంభమైంది.

**99. క్రింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969, మార్చి 3న తెలంగాణ పీపుల్స్ కన్వెన్షన్ తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చింది.
2. 1969, మార్చి 3న తెలంగాణ ప్రజలు బొల్లారం రైల్వేస్టేషన్‌పై దాడి చేశారు
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ**
- టీపీఎస్‌ని స్థాపించడానికి ముఖ్య ప్రేరకులు – ప్రతాప్ కిశోర్, రఘువీరారావు
- 1969, మార్చి 3న తెలంగాణ పీపుల్స్ కన్వెన్షన్ తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చింది
- 1969, మార్చి 3న తెలంగాణ ప్రజలు బొల్లారం రైల్వేస్టేషన్‌పై దాడి జరిపినారు
- 1969, ఏప్రిల్ 25న తెలంగాణ ప్రజాసమితి నుంచి స్థానిక సంస్థల కోటా కింద ఎస్ వెంకట్ రామిరెడ్డి ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థిపై గెలుపొందారు

**100. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. చెన్నారెడ్డి నాయకత్వాన్ని అంగీకరించక కొండా లక్ష్మణ్ బాపూజీ 'తెలంగాణ కాంగ్రెస్ సమితి' ని ఏర్పాటు చేశారు
2. బి. సత్యనారాయణ రెడ్డి, కేశవ్‌రావ్ జాదవ్ సంపూర్ణ తెలంగాణ ప్రజాసమితిని స్థాపించారు
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ** – చెన్నారెడ్డి నాయకత్వాన్ని అంగీకరించక కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కాంగ్రెస్ సమితిని ఏర్పాటు చేశాడు. బి సత్యనారాయణ రెడ్డి, కేశవరావ్ జాదవ్ సంపూర్ణ తెలంగాణ ప్రజాసమితిని స్థాపించారు.

**101. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తెలంగాణ రీజినల్ కమిటీకి మరిన్ని చట్టబద్ధమైన అధికారాలు కల్పించాలి
2. ముఖ్యమంత్రి పదవి నుంచి కాసు బ్రహ్మానందరెడ్డిని తొలగించాలి
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ**
1. తెలంగాణ రీజనల్ కమిటీకి మరిన్ని చట్టబద్ధమైన అధికారాలు కల్పించాలి
2. తెలంగాణకు విడిగా బడ్జెట్‌ను పెట్టాలి
3. విడిగా తెలంగాణ ప్రాంతానికి కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేయాలి
4. భవిష్యత్తులో రాష్ట్ర విభజన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలి
5. ముల్కీ నియమాలను అమలు చేయాలి
6. ముఖ్యమంత్రి పదవి నుంచి కాసు బ్రహ్మానందరెడ్డిని తొలగించాలి.

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



**విద్య, ఉద్యోగ సమాచారం**

## తెలంగాణ హైకోర్టులో...

**కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి తెలంగాణ హైకోర్టు ప్రకటన విడుదల చేసింది.**
- మొత్తం ఖాళీలు: 33
- పోస్టులు: లా క్లర్క్
- అర్హతలు: పోస్టును బట్టి సంబంధిత విభాగంలో లా డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం, అనుభవం ఉండాలి.
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 23
- వెబ్‌సైట్: https://tshc.gov.in

## స్పాలో...

**ఢిల్లీలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (స్పా)లో రెగ్యులర్/కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 31
- పోస్టులు: రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, సెక్షన్ ఆఫీసర్, టెక్నికల్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, హిందీ ట్రాన్స్‌లేటర్, అసిస్టెంట్, డ్రైవర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 25
- వెబ్‌సైట్: http://www.spa.ac.in

## పవర్‌గ్రిడ్‌లో...

**పవర్‌గ్రిడ్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 47
- పోస్టులు: ట్రెయినీ ఇంజినీర్ (ఎలక్ట్రికల్)
- అర్హతలు: కనీసం 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్ (ఎలక్ట్రికల్) లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 6
- వెబ్‌సైట్: www.powergird.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
- గ్రూప్స్ : ఎకానమీ, సైన్స్ అండ్ టెక్నాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ప్రపంచ పేషెంట్ సేఫ్టీ డే ను ఏ రోజున నిర్వహిస్తారు?

**1. పరమవీర చక్ర అవార్డు గ్రహీతల పేరుతో అండమాన్ నికోబార్ ద్వీపసమూహంలోని 21 దీవులకు మొదటిసారి ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ ఎక్స్‌పెడిషన్‌ను ఇటీవల ఎవరు ప్రారంభించారు?**
1) నరేంద్ర మోదీ 2) అమిత్ షా
3) నితిన్ గడ్కరీ 4) రాజ్‌నాథ్ సింగ్

**2. మిస్ ఇండియా వరల్డ్ వైడ్ 2024 విజేతగా నిలిచిన ధ్రువీ పటేల్ ఏ దేశ ప్రవాస భారతీయురాలు?**
1) అమెరికా 2) ఆస్ట్రేలియా
3) బ్రిటన్ 4) ఫ్రాన్స్

**3. ఎఫ్ఎస్ఎస్ ఏఐ గ్లోబల్ ఫుడ్ రెగ్యులేటర్స్ సమ్మిట్–2024లో విడుదల చేసిన నివేదిక సేఫ్టీ ఇండెక్స్ 2024లో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం?**
1) కేరళ 2) తెలంగాణ
3) పంజాబ్ 4) హిమాచల్ ప్రదేశ్

**4. భారత క్రికెట్ చరిత్రలో ఇటీవల 400 అంతర్జాతీయ వికెట్ల మైలురాయిని అందుకున్న భారత బౌలర్?**
1) మహ్మద్ షమీ
2) జస్ప్రీత్ బుమ్రా
3) మహ్మద్ సిరాజ్
4) భువనేశ్వర్

**5. కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ద్వారా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోగా నియమితులైనవారు?**
1) బిజేంద్ర ప్రతాప్ 2) అనురాగ్ గార్గ్
3) ప్రీతమ్ పాండే 4) విశాల్ శేఖర్

**6. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల కుష్ఠు వ్యాధిని తొలగించిన మొదటి దేశంగా ఏ దేశాన్ని అధికారికంగా గుర్తించింది?**
1) అమెరికా 2) పాలస్తీనా
3) జోర్డాన్ 4) భారత్

**7. భారతదేశపు ఓడ రేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ బ్రాండ్ అంబాసిడర్?**
1) నీరజ్ చోప్రా 2) లవ్లీయాన్
3) పీవీ సింధు 4) మను బాకర్

**8. 19వ దివ్య కళా మేళాను ఏ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రారంభించారు?**
1) ఏపీ 2) మధ్యప్రదేశ్
3) పశ్చిమ బెంగాల్ 4) మణిపూర్

**9. అంతర్జాతీయ క్రికెట మండలి 2024, ఆగస్టు కోసం ఐసీసీ ప్లేయర్స్ ఆఫ్ ది మంత్ గా ఎవరిని ఎంపిక చేసింది?**
1) పురుషుల విభాగంలో దునిత్ వల్లగే
2) మహిళా విభాగంలో హర్షిత సమర విక్రమ
3) 1 సరైనది 4) 1, 2 సరైనవి

**10. పురుషుల, మహిళల కేటగిరీల్లో 2024, ఆగస్టు ఐసీసీ ప్లేయర్స్ ఆఫ్ ది మంత్‌గా ఏ ఆటగాళ్లు ఎంపికయ్యారు?**
1) దునిత్ వెల్లలాగే, హర్షిత సమరవిక్రమా
2) వాషింగ్‌టన్ సుందర్, హర్షిత మాధవి
3) రషీద్ ఖాన్, చర్షిత మాధవి
4) జస్ప్రీత్ బుమ్రా, చమరీ ఆటపట్టు

**11. 2025లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి యాక్సియమ్–4 మిషన్‌ను పైలట్ చేసిన మొదటి భారతీయ వ్యోమగామిగా మారబోతున్న భారత వైమానిక దళానికి చెందిన గ్రూప్ కెప్టెన్ ఎవరు?**
1) అజిత్ కృష్ణన్
2) శుభాన్సు శుక్లా
3) అనంత్ అగ్రహారి
4) అంగద్ ప్రతాప్

**12. 2024లో మరణించిన ద్రోణాచార్య అవార్డు విజేత, టేబుల్ టెన్నిస్ కోచ్?**
1) శోభన సీతారాం రణడే
2) రాం నరైన్ అగర్వాల్
3) కున్వర్ నట్వర్ సింగ్
4) జయంత్ కుమార్ పూసిలాల్

**13. ఎక్స్(X) బ్యాండ్‌లో స్వదేశీ మల్టీ ఫంక్షన్ రాడార్‌ను సరఫరా చేయడానికి కొచ్చిన్ షిప్‌యార్డ్ నుంచి ఏ కంపెనీ రూ.850 కోట్ల ఆర్డర్‌ను పొందింది?**
1) సిగ్నల్ ట్రాన్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్
2) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్
3) అదాని డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్
4) గెలాక్సీ ఐ స్పేస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 1 | 3. 1 | 4. 2 |
| 5. 2 | 6. 3 | 7. 4 | 8. 1 |
| 9. 2 | 10. 1 | 11. 2 | 12. 4 |
| 13. 2 | | | |

**1. ప్రపంచ పేషెంట్ సేఫ్టీ డే ను ఏటా ఏ రోజున నిర్వహిస్తారు?**
1) సెప్టెంబర్ 16 2) సెప్టెంబర్ 17
3) సెప్టెంబర్ 18 4) సెప్టెంబర్ 19

**2. అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా తర్వాత ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఎవరు ఎన్నికయ్యారు?**
1) సౌరవ్ భరద్వాజ్
2) ఆతీషి
3) మనీష్ సిసోడియా
4) సంజయ్ సింగ్

**3. క్రీడా మంత్రిత్వ శాఖకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1) హర్మన్‌ప్రీత్ సింగ్ 2) మను భాకర్
3) సుమిత్ అంటిల్ 4) రోహిత్ శర్మ

**4. చైనాను ఓడించి ఐదోసారి పురుషుల ఆసియా చాంపియన్‌షిప్ ట్రోఫీని గెలుచుకున్న దేశం?**
1) ఇండియా 2) పాకిస్థాన్
3) నెదర్లాండ్స్ 4) స్విట్జర్లాండ్

**5. న్యూఢిల్లీలో జరిగిన డోపింగ్ వ్యతిరేక సమావేశానికి ఎవరు అధ్యక్షత వహించారు?**
1) ఆతీశి
2) డా.జయశంకర్
3) మన్‌సుఖ్ మాండవీయ
4) అనురాగ్ ఠాకూర్

**6. అంగ్‌కోర్ వాట్ ఆలయం అత్యంత ఫొటోజెనిక్ యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా పేరు పొందిన ఈ ఆలయం ఏ దేశంలో ఉంది?**
1) యూఏఈ 2) కాంబోడియా
3) భారత్ 4) మయన్మార్

**7. ప్రధాని మోదీ మహిళ సాధికారత కార్యక్రమం 'సుభద్ర' పథకాన్ని ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?**
1) ఒడిశా 2) ఏపీ
3) గుజరాత్ 4) అసోం

**8. జలశక్తి మంత్రిత్వ శాఖ ఏ తేదీల మధ్య ఇండియా వాటర్ వీక్ 2024 నిర్వహించనుంది?**
1) 16 నుంచి 20 (సెప్టెంబర్)
2) 17 నుంచి 20 (సెప్టెంబర్)

**గ్రూప్స్ ప్రత్యేకం**
**కరెంట్ అఫైర్స్**

3) 18 నుంచి 21 (సెప్టెంబర్)
4) 15 నుంచి 20 (సెప్టెంబర్)

**9. ఐసీసీ ఇంటర్నేషనల్ ప్యానెల్ ఆఫ్ డెవలప్‌మెంట్ అంపైర్స్‌కు నామినేట్ చేసిన సలీమా ఇంతియాజ్ ఏ దేశ మొదటి మహిళగా చరిత్ర సృష్టించారు?**
1) భారత్ 2) యూఏఈ
3) బంగ్లాదేశ్ 4) పాకిస్థాన్

**10. టైమ్స్ ట్రావెల్ ద్వారా ఆసియాలో అత్యంత ఫొటోజెనిక్ యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన పేరు?**
1) తాజ్‌మహల్
2) గ్రేట్ వాల్ ఆఫ్ చైనా
3) హ లాంగ్ బే
4) అంగ్ కోర్ వాట్

**11. 'Sri Rama in Tamilgam–an inseparable bond' అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆర్ఎన్ రవి ఏ రాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు?**
1) మహారాష్ట్ర 2) తమిళనాడు
3) బీహార్ 4) తెలంగాణ

**12. కృత్రిమ మేధపై ప్రభుత్వాల పెట్టుబడులు, నైపుణ్య శిక్షణకు ఇస్తున్న ప్రాధాన్యం ఆధారంగా ప్రకటించిన గ్లోబల్ స్కిల్ ర్యాంకింగ్స్‌లో భారత్ స్థానం?**
1) 89 2) 88
3) 86 4) 87

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 2 | 3. 2 | 4. 1 |
| 5. 3 | 6. 2 | 7. 1 | 8. 2 |
| 9. 4 | 10.4 | 11. 2 | 12. 4 |

**1. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ద్వారా భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 'అత్యంత ఫలవంతమైన స్టార్' అవార్డుతో ఎవరిని సత్కరించారు?**
1) పవన్ కళ్యాణ్ 2) చిరంజీవి
3) బాలకృష్ణ 4) రజనీకాంత్

**2. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అధికారిక ధ్రువీకరణ పొంది కుష్ఠు వ్యాధిని తొలగించిన మొదటి దేశంగా అవతరించిన దేశం?**
1) ఇండియా 2) సోమాలియా
3) అఫ్గానిస్థాన్ 4) జోర్డాన్

**3. కేంద్ర రంగ పథకం ప్రధానమంత్రి విశ్వకర్మ మొదటి వార్షికోత్సవం ఎక్కడ జరిగింది?**
1) అహ్మదాబాద్ 2) గాంధీనగర్
3) వార్ధా 4) న్యూఢిల్లీ

**4. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఈవో గా వైద్యనాథన్‌ను ఎన్ని సంవత్సరాలకు తిరిగి నియమించడానికి ఆమోదించింది?**
1) ఒక సంవత్సరం
2) రెండు సంవత్సరాలు
3) మూడు సంవత్సరాలు
4) మూడు నెలలు

**5. మూడు సంవత్సరాల కాలానికి తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ హోల్‌టైమ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1) నేహాల్ వర అయ్యర్
2) సుబ్రత మండోల్
3) అమర్ కుమార్
4) విన్సెంట్ మెనచెరి దెవస్సీ

**6. అనురకుమార దిసనాయకే ఏ దేశానికి తొమ్మిదో అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు?**
1) భూటాన్ 2) శ్రీలంక
3) ఇండోనేషియా 4) పాకిస్థాన్

**7. ఇటీవల విడుదల చేసిన ఓఏజీ 2024 మెగా హబ్స్ విమానాశ్రయాల్లో ఏ భారతీయ విమానాశ్రయం 24వ స్థానంలో నిలిచింది?**
1) మహర్షి వాల్మీకి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు
2) మనోహర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు
3) ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు



4) ఛత్రపతి శివాజీ మహరాజ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు

**8. పైసా సేవ్ క్రెడిట్ కార్డును ప్రారంభించిన పైసా బజార్ ఇటీవల ఏ బ్యాంకుతో భాగస్వామ్యం చేసుకుంది?**
1) యస్ బ్యాంకు 2) వరల్డ్ బ్యాంకు
3) యాక్సిస్ బ్యాంకు
4) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు

**9. ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ నెట్‌వర్క్‌లో భారతదేశపు మొదటి ట్రావెల్ సర్వీసెస్ మార్కెట్ ప్లేస్‌ను ఏ ఆన్‌లైన్ ట్రావెల్ ప్లాట్‌ఫాం పరిచయం చేసింది?**
1) ఈజీ మై ట్రిప్ 2) మేక్ మై ట్రిప్
3) ట్రిప్ అడ్వయిజర్ 4) చెక్ మై ట్రిప్

**10. అమెరికా ఆధారిత కార్నెల్ విశ్వవిద్యాలయం నుంచి ఇటీవల అధ్యయనం ప్రకారం మొదటి మానవ నిర్మిత ఉల్కాపాతం నాసా నుంచి మిగిలిపోయిన రాతి శిథిలాల నుంచి సంభవించవచ్చు?**
1) తానాజెర్ 1
2) గాయ్‌ఫెన్–11
3) జియో స్టేషనరీ ఆపరేషనల్ ఎన్విరాన్‌మెంటల్ శాటిలైట్
4) డబుల్ ఆస్ట్రాయిడ్ రీడైరెక్షన్ టెస్ట్

**11. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్‌షిండే ఇటీవల ఏ నగరంలో 'మాఝి లడ్కీ బహిన్ కుటుంబం బెహెత్' ప్రచారాన్ని ప్రారంభించారు?**
1) పుణె 2) అమరావతి
3) నాగ్‌పూర్ 4) థానే

**12. ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ 68వ జనరల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు?**
1) రాబర్ట్ కేతేరా
2) శాంగ్ హుక్ హమ్
3) రాబర్ట్ మెట్‌సోలా
4) ఫిలేమోన్ యంగ్

**13. ఉచిత, సమ్మిళిత ఇండో పసిఫిక్ ప్రాముఖ్యతను నొక్కి చెప్పిన క్వాడ్ లీడర్స్ సమ్మిట్‌కు ప్రధాని మోదీ ఎక్కడ హాజరయ్యారు?**
1) టోక్యో (జపాన్)
2) సిడ్నీ (ఆస్ట్రేలియా)
3) న్యూఢిల్లీ (ఇండియా)
4) డెలావెర్ (యూఎస్ఏ)

**14. కేఎస్ 1.1, కేపీ 3.3 అయినా జర్మనీలో కనుగొన్న కొత్త కొవిడ్–19 వేరియంట్ పేరు?**
1) ఎక్స్ ఎ బి 2) ఎక్స్ ఇ
3) ఎక్స్ ఇ సి 4) ఎక్స్ ఇ డి

**15. నాసా ద్వారా ఆగస్టు 7న గుర్తించిన తర్వాత 2024, సెప్టెంబర్ 29 నుంచి నవంబర్ 25 వరకు భూమి చుట్టూ తిరుగుతున్న మినీ మూన్ 2024 పీ15 అంచనా పరిమాణం పరిధి ఎంత?**
1) 10 నుంచి 50 ఫీట్లు
2) 16 నుంచి 138 ఫీట్లు
3) 20 నుంచి 100 ఫీట్లు
4) 30 నుంచి 150 ఫీట్లు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 4 | 3. 3 | 4. 3 |
| 5. 4 | 6. 2 | 7. 3 | 8. 1 |
| 9. 1 | 10. 4 | 11. 4 | 12. 2 |
| 13. 4 | 14. 3 | 15. 2 | |

**సత్యనారాయణ**
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

